తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
22 ఏప్రిల్ 2026
పేజీలు : 8


# చింతకానిలో మద్యం అక్రమాలు

## ఎక్సైజ్ శాఖపై ప్రజల ఆగ్రహం

### నిబంధనలు పక్కన పెట్టిన ఎక్సైజ్ శాఖ

❍చింతకానిలో మద్యం దందా రాజ్యం ❍ఎంఆర్‌పీ మించితే 'నో యాక్షన్'- ఎక్సైజ్ శాఖ 'నో రియాక్షన్'!






❍ ప్రజల గళం పెరుగుతున్నా చర్యలే లేవు? ❍ ఫిర్యాదు చేసినా ఫలితం లేదు..

❍ అధికారుల వైఖరిపై మండిపడుతున్న ప్రజలు

**చింతకాని , ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
చింతకాని మండలంలో మద్యం అక్రమాలపై ప్రజలు గళమెత్తుతుండగా? పరిస్థితి మాత్రం రోజురోజుకు మరింత ఆందోళనకరంగా మారుతోంది. "జనం సాక్షి" కథనాలు వెలుగులోకి తెస్తున్న నిజాలు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టే కలవరపెడుతున్నాయి. కానీ పర్యవేక్షణ చేయాల్సిన శాఖ మాత్రం మత్తు వదలని స్థితిలోనే కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రాసుకుంటే రాసుకుంటారు :**
మద్యం అధిక రేట్లు, అక్రమ వసూళ్లపై ప్రజలు ప్రశ్నిస్తుంటే? "రాసుకుంటే నాలుగు రోజులు రాస్తారు, మా వసూళ్లు మాకు ఉంటాయి" అని ఎక్సైజ్ శాఖ అధికారులు బహిరంగంగానే వ్యాఖ్యానించడం సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకాలు జరుగుతున్నాయా? లేక అక్రమాలకు తెరలేపుతున్నారా? అన్నది పర్యవేక్షించాల్సిన శాఖే నిబంధనలను తిలోత గాలిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

**ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే?**
ప్రజల తరపున ఫిర్యాదు చేయడానికి వచ్చిన అధికార పార్టీ నాయకుడికే "మీరేం చేసుకుంటారో చేసుకోండి, నాకేం సంబంధం లేదు" అని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సమాధానం ఇవ్వడం. గరిష్ట చిల్లర ధర కంటే మద్యం అమ్ముతున్నారు అని పిర్యాదు చేస్తే మీరు ఎక్కువ ధర పెట్టి మద్యం సేవించకండి అని సదరు ఎక్సైజ్ సీఐ అన్నడం ఈ ఒక్క మాటే ఆ అధికారికి చేరుతున్న ముడుపుల స్థాయిని అద్దం పట్టుతోందని స్థానికులు అంటున్నారు.

**రెండు సంవత్సరాల ముడుపులు :**
కేవలం చింతకాని మండలంలో రెండు సంవత్సరాలు తీసుకునే ముడుపుల జీవితమే సెట్ అవుతుందనే గుసగుసలు ఎక్సైజ్ వర్గాల్లో వినిపిస్తున్నాయన్నది మరింత చర్చనీయాంశమైంది. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు జీతభత్యాలు పక్కన పెట్టి "మామూలు"లతో రోజువారీ వ్యవహారం సాగుతుండటంతో? విధి నిర్వహణ పక్కనబెట్టి వైన్ షాపుల నిర్వాహకులకు తొత్తులుగా మారారని ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

మిగతా 2లో

## వసతి గృహాలపై కలెక్టర్ స్పెషల్ ఫోకస్!

❍సంక్షేమ వసతి గృహాలలోని సమస్యలపై నివేదికలు అందించాలి

❍ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సూర్యాపేటలోని కేజీవిబిని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీలు సక్రమంగా రిజిస్టర్ నిర్వహించాలని, రోజు వారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

మిగతా 7లో

## మాడుగులపల్లిలో పారిశుధ్యం పడకేసింది

### హైవే పక్కనే మురుగు నరకం

### పట్టించుకోని అధికారులు దుర్వాసనతో స్థానికుల అవస్థలు



**మాడుగులపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
మాడుగులపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారి (నామ్ ఎక్స్‌ప్రెస్) టోల్‌గేట్‌కు అర కిలోమీటరు దూరంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది హైవేను ఆనుకుని ఉన్న డ్రైనేజీ కాల్వలు పూడికతో నిండిపోయి, మురుగునీరు నిలిచిపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో కుళ్ళిపోతోంది అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నా, కళ్ళ ముందే కనిపిస్తున్న ఈ నరకాన్ని పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ రహదారి వెంబడి నడిచి వెళ్లే బాటసారుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కాల్వల నుండి వెదజల్లుతున్న భయంకరమైన దుర్వాసనతో ప్రజలు వాంతులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ముక్కుకు రుమాలు అడ్డం పెట్టుకున్నా ఆ ఘాటైన వాసన భరించలేకపోతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఇంతటి అపరిశుభ్రత దర్శనమిస్తుండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది ఈ మురుగు కాల్వల సమీపంలో నివసించే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది ఇళ్లలో కనీసం ప్రశాంతంగా కూర్చోలేని, భోజనం చేయలేని రీతిలో దుర్వాసన ఇళ్లను చుట్టుముడుతోంది. దీనికి తోడు నిలిచిపోయిన మురుగునీరు దోమలకు నిలయంగా మారింది. రాత్రంతా దోమల దండయాత్రతో నిద్రలేని గడుపుతున్నామని, చిన్న పిల్లలు,

మిగతా 7లో



## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దళితరత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు

# ఘన సన్మానం

**ఖమ్మం, (జనంసాక్షి):**
దళితరత్న అవార్డు గ్రహీత, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ఈరోజు కళాశాల లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.సమాజ సేవలో, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో, దళితుల హక్కుల సాధనలో, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు గారికి దళితరత్న అవార్డు రావడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని నవీన్ బాబు పేర్కొన్నారు. ఆయన సేవాస్ఫూర్తి మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.ఈ సందర్భంగా కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు కాటేపల్లి నవీన్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, హైకోర్టు లాయర్ భానుచందర్, డిగ్రీ లెక్చరర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ యాజమాన్యాన్ని వివరణ కోరిన జేసీఎల్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధి సారపాక ఐటీసీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పంద జాప్యానికి సంబంధించి వరంగల్ కు చెందిన జాయింట్ లేబర్ కమిషనర్ (జేసీఎల్) వివరణ కోరినట్లు ఐఎన్టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి లు తెలిపారు. ఈనెల 13న వరంగల్ జాయింట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఐటీసీ వేతన ఒప్పంద జాప్యం, కార్మిక సమస్యలకు సంబంధించి వినతిపత్రం అందజేశామని... దీనికి సంబంధించి జేసీఎల్ ఐటీసీ యాజమాన్యాన్ని ఈ సమస్యలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఓ పత్రాన్ని ఐఎన్టీయూసీ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఐటీసీ యాజమాన్యం, గుర్తింపు సంఘం నిర్లక్ష్య ధోరణితో కార్మికుల హక్కులకు భంగం కలుగుతున్నందున జేసీఎల్ జోక్యం చేసుకుని యాజమాన్యాన్ని వివరణ కోరినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మిక సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని వారు పేర్కొన్నారు.

## మహిళా బిల్లు పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ



**తుంగతుర్తి ఏప్రిల్ 21 (జనం సాక్షి):**
మహిళా బిల్లు పట్ల భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలను అత్యున్నత పదవి లో నియమించింది అలాంటి కాంగ్రెస్ పార్టీ మీద అబాండాలు వేయడం మానుకోవాలి అని హితావు పలికారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో 2023 లోనే ఏకగ్రీవంగా ఆమోదించిందని ఇప్పుడు లోక్ సభలో వీగిపోయిందని అన్నారు మహిళా బిల్లు ముసుగులో దేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల స్థానాల సంఖ్య ను పెంచడానికి, నియోజకవర్గా ల పునర్విభజన చేపట్టడానికి చేసిన ప్రయత్నమే అయినటువంటి 131 రాజ్యాంగ సవరణ బిల్లు అని అన్నారు, మహిళా రిజర్వేషన్ బిల్లు ను కొత్తగా తీసుకురావలసిన అవసరం లేదన్నారు. డీలిమిటేషన్ పేరుతో మళ్ళీ అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. మహిళా బిల్లు ను అమలు చేయకుండా భారతీయ జనతా పార్టీ యే అడ్డుపడుతుందని మహిళా లోకం గమనించి బిజెపి కి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## తుంగతుర్తిలో సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు



**తుంగతుర్తి ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో తుంగతుర్తి పట్టణంలో ఈనెల 23 నుండి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ బొంకూరి అరుణ అన్నారు, మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు కరాటే నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ఆత్మ రక్షణకు ఆయుధం లాగా పని చేస్తుందన్నారు, కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దారుఢ్యం తో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందని అన్నారు, ఈ సమ్మర్ క్యాంపు ఉదయం 6:00 గంటల నుండి 7:30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు అవకాశాలు విద్యార్థులు యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధి సారపాక బ్రిడ్జి క్రింద గోదావరిలో అనధికార ఇసుక ర్యాంపు నుంచి ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ ఐ నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం... గోదావరి నదిలో బ్రిడ్జి కింద ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో లోడ్ చేసి తీసుకువెళుతుండగా ఎస్ ఐ సిబ్బందితో అక్కడకు చేరుకుని ఏడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసుస్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**ఉపసర్పంచ్ ఫిర్యాదు...**
సోమవారం రాత్రి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సారపాక బ్రిడ్జి కిందకు వెళ్లగా ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ పై ఇసుక మాఫియా దాడికి యత్నించారు. ఈ దాడి యత్నానికి సంబంధించి మంగళవారం ఉపసర్పంచ్ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్ ఐ నాగభిక్షం తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే మందుల సామేలు పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### బాలెంల సైదులు టీపీసీసీ రాష్ట్ర నాయకులు



**అడ్డగూడూర్/ఏప్రిల్ 21(జనంసాక్షి)**
అడ్డగూడూరు మండల కేంద్రంలో సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఃఖీూ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలన్ని నిరాధారణమైనవని టీపీసీసీ రాష్ట్ర నాయకులు బాలెంల సైదులుఅన్నారు.. అధికారం పోయింది అన్న బాధతో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే రీతిలో బిఆర్ఎస్ నాయకుల తీరు ఉందని ఎద్దేవా చేశారు.ధర్మారం గ్రామంలో చెరువులో తీస్తున్న మట్టి పూర్తిగా గ్రామస్తుల సహకారంతోటి చట్టపరంగా మట్టిని తీస్తున్నట్టు స్వయంగా స్థానికుల తెలిపారని ఆయన అన్నారు.ఈ విషయంలో బిఆర్ఎస్ నాయకులు కావాలని రాజకీయ పబ్బితి కోసం ప్రెస్ మీట్లు పెట్టి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మీద తప్పుడు ఆరోపణలు చేసి,వాళ్ళ రాజకీయ ఉనికి కాపాడుకోవాలని తపన తప్ప మరొకటి లేదని స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో లక్షల టన్నుల కొద్ది, లక్షలాది లారీల తోటి బిక్కేరు , మూసి నదిలో ఇసుక తీసినప్పుడు వీళ్ళందరూ ఏమైపోయారని విమర్శించారు.స్వయంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులే లారీలు అద్దెకు తెచ్చుకుని ఇసుక లారీలు నడుపుతుంటే అడ్డువచ్చిన రైతన్నలను గుద్దుకుంటూ వెళ్లిన సందర్భాలు ఇంకా కళ్ళ ముందే ఉన్నాయని,జానకీపురంలో ఇసుక లారీలను ఆపినందుకు రైతుల మీద ఇదే జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించి వాళ్ళని ఇబ్బంది పెట్టలేదా అని విమర్శలు గుప్పించారు.ఇసుక గురించి,మట్టి గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని స్పష్టం చేశారు.

## ఐటీసీలో ప్రమాదం..



**- డ్రైవర్ మృతి**

**- ఐటీసీ గేటు ఎదుట కుటుంబసభ్యుల ఆందోళన**

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో మంగళవారం లారీ ఫైర్ పైపులైనుకు తగలడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ మెడకు తీవ్రగాయాలై మృతిచెందగా మరో ఇద్దరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఉదయం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ ట్రాన్సుపోర్టులో ముసలిమడుగుకు చెందిన తంబి(50) లారీడ్రైవర్గా పనిచేస్తున్నాడు. లారీలో పల్ప్ మెటీరియల్ తీసుకుని ఐటీసీలోని పల్ప్ యార్డులో అన్లోడింగ్ చేసుకుని తిరిగి బయటి వర్కు సంబంధించి వెళు తుండగా లారీ యార్డు సమీపంలో ఉన్న ఫైర్ పైపులైనుకు లారీ బలంగా తగిలి పూర్తిగా మెల్ట్ అయింది. దీంతో ప్రధాన పైపు పగిలిపోవడంతో ఈ సంఘటనలో డ్రైవర్ కిందపడిపోవడంతో పైపులైనుకు సంబంధించిన పైపు మెడభాగంలో తగలడంతో తెగిపోయింది. సమాచారం అందుకున్న సెక్యూరిటీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్ తీవ్రంగా గాయపడిన డ్రైవర్ తంబిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే భద్రాచలం వెళ్లే మార్గమధ్యంలో ప్రాణాలు పోయినట్లు నిర్ధారించారు. ఫైర్ పైపులైను పగిలిపోవడంతో ఉవ్వెత్తున నీరు ఎగిసిపడటంతో ఆ నీరంతా ఐటీసీ పక్కనే ఉన్న గోడ నుంచి సారపాకలోని పలు వీధుల్లోకి వచ్చి చేరింది. అప్పటికే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై ఫైర్ పైపులైను కనెక్షన్ ఆపడంతో ఎగిసిపడిన నీటిఉధృతం పూర్తిగా తగ్గింది.

**ఐటీసీ గేటు ఎదుట కుటుంబసభ్యుల ఆందోళన..**



ఫైర్ పైపులైను పగిలి ప్రమాదంలో మృతిచెందిన తంబి కుటుంబసభ్యులు ఐటీసీ గేటు వద్ద మంగళవారం సాయంత్రం ఆందోళన నిర్వహించారు. తన భర్తకు ఐటీసీ యాజమాన్యం పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ఐటీసీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా న్యాయం చేస్తామని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.

# కేంద్ర సెన్సార్ బోర్డులో భువనగిరి విద్యావేత్తకు చోటు



**భువనగిరి, ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త మెరుగు మధు కేంద్ర చలనచిత్ర ధృవీకరణ మండలి (సీబీఎఫ్‌సీ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహా మండలి సభ్యుడిగా, సెన్సార్ బోర్డు సభ్యునిగా నియమితులయ్యారు. విద్యా రంగంలో గత రెండు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన మెరుగు మధుకు ఈ బాధ్యతలు దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనగిరిలోని మదర్ థెరిస్సా స్కూల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మెరుగు మధును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్య ద్వారా సమాజ మార్పు సాధ్యం అనే లక్ష్యంతో సేవలందిస్తున్న ఆయనకు కొత్త బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, జిల్లా అధ్యక్షులు పాలకుల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు, చంద్రశేఖర్, సి.సురేష్, భాగ్యలక్ష్మి, తోటకూర యాదయ్య, సునీల్, ట్రస్మా నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పాముల అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే



**ములకలపల్లి ఏప్రిల్ 22 జనంసాక్షి:** మండలంలోని పూసుగూడెం రైతు వేదిక నందు నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీలకు ప్రభుత్వం అందించే సెల్ ఫోన్ లను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుక్య ధర్మా, సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, వికె రామారావు సర్పంచ్ ఊకె ఆదిలక్ష్మి, గుట్ట గూడెం సర్పంచ్ చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్లోక విద్యాసంస్థ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 21**
హాలియా పట్టణంలోని శ్రీ శ్లోక స్కూల్‌లో ఏప్రిల్ 20న జరిగిన ఎస్.కె.జి. విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాలియా పోలీసు సీఐ సతీష్ రెడ్డి, కీసర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఆర్కపల్లి ఆంజనేయులు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్.ఐ. కొట్టె ఏడుకొండలు (ది మిషన్ ఫౌండర్) హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు శ్రీ శ్లోక (గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు ఆహ్వానించిన ముఖ్య అతిథులతో జ్యోతి పూజలు, బాలనృత్యాలు, ప్రసంగాలు ఆకర్షణీయంగా జరిగాయి. తల్లిదండ్రులు, ప్రజలు ఈ బాలకళాప్రదర్శనలను చూసి మెచ్చుకున్నారు.

**ముఖ్య అతిథుల ఆశీర్వాదాలు**
సతీష్ రెడ్డి విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఆర్కపల్లి ఆంజనేయులు చిన్నప్పటి నుంచే మంచి అలవాట్లు, నైతిక విలువలు నేర్చుకోవాలని ప్రేరేపించారు. కొట్టె ఏడుకొండలు భవిష్యత్తు తల్లిదండ్రులు, టీచర్ల చేతుల్లో ఉందని, మంచి ప్రవర్తన కొనసాగించాలని పేర్కొన్నారు.

**జనంసాక్షి వార్తాకు స్పందన**

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

# మైహోమ్‌కి షాక్

**అనుమతుల్లేకుండా వేసిన ఫెన్సింగ్ తొలగించిన జిపి అధికారులు**

**ఎస్సీ కాలనీలో సర్వేనెంబర్ 874లో అక్రమ నిర్మాణాలు తొలగింపు**



**మేళ్లచెరువు (జనంసాక్షి):** న్యూ ఎస్సీ కాలనీ సర్వేనెంబర్ 874లో గల ప్రభుత్వ భూమిలో మైహోమ్ సిమెంట్స్ అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ అధికారులు అడ్డుకట్ట వేశారు. తమ భూములేనంటూ గత 4 రోజులుగా అక్రమంగా ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేసిన మైహోమ్ సంస్థకు నోటీసులు జారీ చేసి మంగళవారం ఫెన్సింగ్ తొలగించారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ఫెన్సింగ్ తొలగించినందుకు ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



## గురుకులాల విద్యార్థులు ప్రతిభను కనబరచాలి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**బీబీనగర్ (జనంసాక్షి):**
గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చదువుల్లో, ఆటల్లో ప్రతిభను కనబరచాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం బీబీనగర్ లోని బీసీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గదిని, భోజనాలను వంట సామాగ్రిని పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థినిలకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ సమావేశంలో పాల్గొని పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే ఉన్నత భవిష్యత్తుకు ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో 22వ వార్డులో

# నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు

**భువనగిరి, ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
స్థానిక ఎమ్మెల్యే సహకారంతో భువనగిరి పట్టణంలోని 22వ వార్డు పరిధిలో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ తెలిపారు. 22వ వార్డులోని న్యూ రామ్‌నగర్ ప్రాంతంలో ఇటీవల నూతన గృహ నిర్మాణాలు జరిగినప్పటికీ విద్యుత్ లైన్ సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు కొత్త లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో పోకల సుధాకర్ నివాసం నుంచి బ్రహ్మచారి ఇంటి వరకు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ లైన్ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సహదేవ్, బ్రహ్మచారి, పోకల సుధాకర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళన కరపత్ర ఆవిష్కరణ

**హిందూ సమ్మేళనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణంలో ఈనెల 26న ఆదివారం సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ పెద్దలు మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటేందుకు ఈనెల 26న మార్కెట్ యార్డులో నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమంలో ప్రతి కుటుంబం నుండి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పార్టీలకతీతంగా పలువురు హిందూ నాయకులు హాజరయ్యారు. హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థస్వామి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నీలా లక్ష్మయ్య, గజ్జల చిత్తరంజన్ రెడ్డి, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి గుమ్మడవెల్లి జనార్దన్, వింజమూరి చంద్రమౌళి, ఆంజనేయులు, బొడిగె శంకర్ గౌడ్, నూతనగంటి ఈశ్వర్, చెనగోని శివ, భూతరాజు భరత్, గంట శ్రీనివాస్, సముద్రాల ధనయ్య, మాద్దుల యాదగిరి సముద్రాల సంతోష్, మిర్యాల పవన్, మిరియాల శ్రీనివాస్, తెరటిపల్లి విట్టల్, రావుల సత్యనారాయణ, లచ్చిరామ్ నాయక్, నాగార్జున రెడ్డి, ముత్యం, అంజన్ కుమార్, సంపెంగ మురళి, బందారు జయశ్రీ, గుమ్మడపల్లి గీత, గాజుల వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతకు ఆదర్శంగా మధిర పట్టణాన్ని తీర్చిదిద్దుతా

**మధిర, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**
స్వచ్ఛతకు ఆదర్శంగా మధిర పట్టణాన్ని తీర్చిదిద్దేటందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కోరారు.మంగళవారం మధిర మున్సిపాలిటీ మడుపల్లిలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, 5,6,7 వార్డు కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ సుజాత విస్తృతంగా పర్యటించారు. ముందుగా డ్రై రిసోర్స్ కన్స్ట్రక్షన్ సెంటర్ (డిఆర్ సి సి)తడి పొడి చెత్త వేరు చేయు మిషన్ సెంటర్ ని సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ సిబ్బందితో చైర్మన్ సుజాత మాట్లాడారు. తడి చెత్తను (ఆహార వ్యర్థాలు,కూరగాయల వ్యర్థాలు)సేంద్రీయ ఎరువుగా మార్చి ఈ ఎరువును రైతులకు విక్రయించడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు.అలాగే ప్రజల్లో తడి,పొడి చెత్త వేరుచేసి ఇచ్చే పద్ధతిపై శానిటేషన్ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు.





**మడుపల్లి వీధుల్లో సిసి రోడ్లు కోసం కృషి చేస్తా**
మడుపల్లి 5,6,7, వార్డుల్లో మెయిన్ రోడ్,వార్డుల్లో సిసి రోడ్ల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసి మడుపల్లి రోడ్ల సమస్యను వివరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.మడుపల్లి సైడ్ డ్రైనేజీలు రోడ్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



## ఎర్రబోడులో సోలార్ సౌర విద్యుత్ మోటార్ ఏర్పాటు

### మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ బొర్రా లలిత

**చంద్రుగొండ,ఏప్రిల్ 21( జనంసాక్షి ):**
అది అటవీ ప్రాంతం ఏళ్ల తరబడిగా అక్కడే నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటున్న గోత్తి కోయలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని చంద్రుగొండ మండలం బెండలపాడు సర్పంచ్ గా ఎన్నికైన అనంతరం వారి కష్టనష్టాలు తెలుసుకొని ప్రధానంగా మంచినీటికి ఇబ్బంది పడకుండా అటవీ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో సోలార్ విద్యుత్ తో నడిచే మంచినీటి బోరును ఏర్పాటు చేశారు సర్పంచ్ బొర్ర లలిత. అదేవిధంగా నీటి నిల్వ కోసం ట్యాంకులు కూడా ఏర్పాటు చేసి గొత్తి కోయల మనసు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గొత్తి కోయలు సర్పంచ్, వార్డు సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ ఉప సర్పంచ్ బానోత్ బాలు పంచాయతీ కార్యదర్శి రోహిత్ పంచాయతీ కార్మికులు ఎర్రబోడు నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### సూరంశెట్టి కిషోర్



**మధిర, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
మధిర మండలం నిదానపురం గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అమరావతి సాంబిరెడ్డి , అనసూర్య దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారిమండల కాంగ్రెస్ నాయకుడు సూరంశెట్టి కిషోర్ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ముఖ్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని కొనియాడారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థవంతంగా అమలవుతూ, పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేస్తోందని అభినందించారు.ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు సొంత గృహాలు కల్పించడం వల్ల వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రత, గౌరవం పెరుగుతున్నాయని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలు కొత్త జీవితం ప్రారంభిస్తున్నాయని, ఇది ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది అర్హులైన వారికి ఈ పథకం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, పతేపురపు సంగయ్య, నిధానపురం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండా వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బాధా కృష్ణరెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్, వెంపటి రమేష్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, జల్లేపల్లి ప్రసాద్, బాధా సత్యనారాయణ రెడ్డి, చల్లా వెంకట్ రెడ్డి, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో వ్యర్థాల పారబోతపై బీజేపీ నాయకుల వినతి

**చంద్రుగొండ, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో టిఫిన్ సెంటర్ నిర్వాహకులు, బెల్ట్ షాపులు, కిరాణా దుకాణదారులు వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పారబోస్తుండటంపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, మద్యం సీసాలు, అలాగే వివాహాలు మరియు ఇతర వేడుకలలో వచ్చే ఇస్తరాకులు, ప్లాస్టిక్ గ్లాసులు తదితర వ్యర్థాలను చెరువులు, వాగులు, వ్యవసాయ పొలాలు మరియు రోడ్ల పక్కన వేయడం వల్ల ఆ ప్రాంతాలు దుర్గంధంతో నిండిపోతున్నాయని తెలిపారు.ఈ చర్యల కారణంగా చెరువులు, వాగులు కలుషితమవుతున్నాయని, అలాగే వ్యవసాయ పొలాల్లో పడేసిన గాజు సీసాలు మరియు ప్లాస్టిక్ కారణంగా రైతులు, పశువులకు గాయాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కావున గ్రామ ప్రజలకు, దుకాణదారులకు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు అవగాహన కల్పించి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నియంత్రించాలని, చంద్రుగొండ గ్రామపంచాయతీని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దాలని కోరుతూ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ లకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భోగి కృష్ణ, జంగా సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో

### అటవీ రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

**కల్లూరు ఏప్రిల్ 21(జనంసాక్షి)**
కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అటవీ శాఖ అధికారులతో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అనేక సంవత్స రాలుగా అటవీ?రెవెన్యూ శాఖల మధ్య కొనసాగుతున్న భూవివాదాలు, సరిహద్దుల నిర్ధారణ (బౌండరీ ఫిక్సేషన్), భూ రికార్డుల సమన్వయం, ఆక్రమణల నివారణ, సంబంధిత పరిపాలనా సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా సబ్ కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకు, భూసరిహద్దుల స్పష్టమైన గుర్తింపు చేపట్టుటకు, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయుటకు అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల తాసిల్దార్లు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



## యూనిఫైడ్ కౌన్సిల్ అంతర్జాతీయ ఐఇఓ, ఎన్ ఎస్ ఓ, ఐఎమ్ ఓ లో బోటనీ బాలాజి విద్యార్థుల ప్రభంజనం

**దమ్మపేట ఏప్రిల్21(జనం సాక్షి):**
2025-26 విద్యా సంవత్సరంకు గాను యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో -23 బంగారు పతకాలు,అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్ లో -20 బంగారు పతకాలు,అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో 10 బంగారు పతకాలు,276 జాతీయస్థాయి మరియు రాష్ట్రీయ స్థాయి ర్యాంకులు సాధించి బోటని బాలాజీ స్కూల్ విద్యార్థులు అగ్రగామిగా నిలిచారు.ప్రత్యేకంగా టీ.ఉదయ్ రాఘవ విద్యార్థికి నగదు బహుమతి లభించింది.ఈ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి జగపతి చేతులమీదుగా బంగారు పతకాలను,ప్రసనీశా పత్రాలను బహుకరించడం జరిగింది.పాఠశాల కరస్పాండెంట్ నర్సన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన విద్యా విధానం ద్వారానే ఈ విజయం సాధించగలిగాము అని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలాజీ,ప్రిన్సిపల్ అనంతరావు కోఆర్డినేటర్స్ సుధాకర్,నాజియా సుల్తానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.





## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో
# రేస్ ప్రభంజనం

**జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ విద్యార్థులు**

**కోదాడ,( జనంసాక్షి):**
జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583, చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యుఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు.దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో సరైన శిక్షణ, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి అధ్యాపకుల మార్గదర్శకత్వం వలన ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగ..

- పార్టీ వీడే యోచనలో లింగోజి కిరణ్ కుమార్..?
- రాజకీయాల్లో పెరిగిన ఉత్కంఠ..




**చండూరు,ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా రాజకీయాల్లో, ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, కే.ఆర్జీ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లింగోజి కిరణ్ కుమార్ పార్టీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఆయన పార్టీ మారే యోచనలో ఉన్నారన్న వార్త ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.గతంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కిరణ్ కుమార్, పార్టీ పెద్దల ఆదేశాల మేరకు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. పార్టీ అధిష్టానం తనకు ఏదో ఒక నామినేటెడ్ పదవిని కట్ట బెడుతుందని ఆయన గట్టిగా ఆశించారు. కానీ, ఇటీవల జరిగిన కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో ఆయనకు ఎటువంటి స్థానం కల్పించకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. తనను పార్టీ విస్మరించిందన్న భావన ఆయనలో బలమైన అసహనాన్ని కలిగిస్తోంది.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో, మునుగోడు నియోజకవర్గంలో కీలకమైన చండూరు మండలంలో కిరణ్ కుమార్ లాంటి యువ నాయకుడు అసంతృప్తితో ఉండటం కాంగ్రెస్ పార్టీకి పెద్ద సవాలుగా మారింది. అధిష్టానం తనను గుర్తించకపోవడాన్ని నిరసిస్తూ, ఎంపీటీసీ లేదా జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఆయన సొంతంగా పోటీ చేసినా లేదా పార్టీ మారినా, అది కాంగ్రెస్ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలో చేరడానికి సిద్ధమైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం, ఈ నెల 25న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆయన ఆ పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ పరిణామాలు మునుగోడు రాజకీయాల్లో కీలక మలుపులు తిరిగేలా కనిపిస్తున్నాయి. మేధావులు, రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అధిష్టానం తక్షణమే రంగంలోకి దిగి ఆయనతో చర్చలు జరపకపోతే, రాబోయే ఎన్నికల్లో పార్టీకి ఊహించని నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.



## కమ్యూనిస్టు యోధుడు పిండి వెంకట్ రెడ్డి
# మరణం పార్టీకి తీరని లోటు
## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మాడుగులపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు పిండి వెంకట్ రెడ్డి (90) మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు మంగళవారం ఆయన వెంకట్ రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి, ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వెంకట్ రెడ్డి యుక్త వయసు నుండే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై, ఆరు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు ఎన్ని రాజకీయ మార్పులు వచ్చినా, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని వీడకుండా నిలిచిన ధీశాలి అని అన్నారు పాములపాడు గ్రామంలో యాతం పాపిరెడ్డి వారసుడిగా పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని పేర్కొన్నారు నిరాడంబరత, నిస్వార్థం ఆయన సొంతమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనమిచ్చే నిజమైన నివాళి అని జూలకంటి అన్నారు అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ పక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, దబ్బికార మల్లేశం, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు, తంగెళ్ల నాగమణి, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, శ్రీకర్, చింతచర్ల శ్రీను, అలుగుబిల్లి వెంకటరెడ్డి, బంటు రామచంద్ర, చింతచెర్ల లింగయ్య, గండమల్ల పరుశరాములు, రొయ్య బిక్షం, ఎల్లుట్ల వెంకటయ్య, అంతటి మంగమ్మ, కోదాడ సోమయ్య మరియు కుటుంబ సభ్యులు పిండి ఇందిర, అరుణ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా కొమ్ము రమేష్ మాదిగ ఎన్నిక



**గుర్రంపోడు ఏప్రిల్ 21 (జనంసాక్షి );**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా మండలంలోని చేపూరు గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ మాదిగ ఎన్నికయ్యారు.సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు పోలేని యాదయ్య మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున మాదిగ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు కొమ్ము రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా కొమ్ము రమేష్ మాట్లాడుతూ.. గుర్రంపోడు ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన తాను మండలంలోని మాదిగల సమస్యల కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని అదేవిధంగా మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి శ్రమిస్తానని పేర్కొన్నారు. గుర్రంపోడు మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులకు, గుర్రంపోడు మండల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ మూడవ ర్యాంక్ సాదించిన బాలెంల తాత్విక




**అడ్డగూడూర్/ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంనికి చెందిన బాలెంల దుర్గయ్య విద్యుత్ లైన్ మెన్ చిన్న కూతురు తాత్విక హైదరాబాద్ లోని నారాయణ కొంగరి కలాన్ బ్రాంచి లో తొమ్మిదో తరగతి చదువుతుంది అక్కడ సి నాప్స్ సంస్థ వాళ్ళు నిర్వహించిన నేషనల్ టాలెంట్ టెస్ట్ లో భారత దేశం స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించింది ఈ రోజు హైదరాబాద్ లోని రవీంద్ర బారతి లో ఆ సంస్థ ఏజిఎం గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంశ పత్రం షీల్డ్ స్మార్ట్ వాచ్ ని అందిచడం జరిగింది. ఈ సందర్భంగా బాలెంల దుర్గయ్య మాట్లాడుతూ నా కూతురు జాతీయ స్థాయిలో ర్యాంక్ రావడం చాలా సంతోషం గా ఉంది గత సంవత్సరం ఎనిమిదో తరగతి లో జాతీయ స్థాయిలో ఐదవ ర్యాంకు ఆరవ తరగతి లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం జరిగింది అని అన్నారు అలాగే మన పిల్లలు ఎక్కడ చదివిన వాళ్ళు బాధ్యత గా చదివినప్పుడే ఇలాంటి ఫలితం వస్తుంది అని అన్నారు మా పాప కు మంచి విద్యను అందించిన నారాయణ స్కూల్ కొంగరి కలాన్ బ్రాంచ్ యాజమాన్యం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులకు స్టాఫ్ కు అందరికి పేరు పేరు నా ధన్యవాదములు తెలిపారు.

## ఇంటర్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

**మేళ్లచెరువు( జనంసాక్షి) :** మొన్న ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో తెలంగాణ స్టేట్ సెకండ్ ర్యాంక్ తో నిలిచిన ఒరుగంటి ప్రద్యుమ్న (గా/సి ఒరుగంటి నరసింహారావు ) 468/470 మార్కులు సాధించి అద్భుత విజయాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మేళ్ళచెరువు గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి , ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామానికి గర్వకారణమైన ఈ విజయంతో యువతకు ప్రద్యుమ్న ఆదర్శంగా నిలిచారు.







# వసతి గృహాలపై కలెక్టర్ స్పెషల్ ఫోకస్!

వసతి గృహాలలో రెగ్యులర్ గా పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.అనంతరం వంట శాల, స్టోర్ గదులను, లివింగ్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూపై సంతృప్తి వ్యక్తం చేశారు.కేజీవిబిలో ఫ్యాన్లు, మైనర్ రిపేర్ల కోసం కలెక్టర్ అవైలబుల్ నిధుల నుండి రూ.50వేలు అందించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిబేట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఓ.నారాయణమ్మ, జిసిడిఓ పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతకానిలో మద్యం అక్రమాలు

**ఏసీబీ దృష్టి ఎప్పుడెప్పుడు? :**

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవినీతి నిరోధక శాఖ ఇప్పుడు రంగంలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. చింతకాని మండలంలో పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారుల ఆస్తిపాస్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని, “ఒక్కరిని పట్టుకుంటే? పది మంది సెట్ అవుతారు” అనే నమ్మకం ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. అవినీతి నిరోధక శాఖ కఠిన చర్యలు తీసుకుంటే? మిగతా అధికారులకు అది గట్టి హెచ్చరిక అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

**నియంత్రణ చేయాల్సిన ఎక్సైజ్ శాఖే:**

నియంత్రణ చేయాల్సిన ఎక్సైజ్ శాఖే నియంత్రణ తప్పితే? అక్రమాలకు అడ్డుకట్ట ఎవరు వేస్తారు? చట్టాన్ని అమలు చేయాల్సిన చేతులే చట్టాన్ని చీల్చిపారేస్తే? ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? “మద్యం మాఫియా”కి కవచంగా మారిన వ్యవస్థపై ఇప్పటికైనా గట్టి కొరడా ఊపకపోతే? ఈ నిర్లక్ష్యం రేపటి పెద్ద విపత్తుకు నాంది కావడం ఖాయం. చింతకాని మండలంలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. లేదంటే? “మద్యం మాఫియా” ముసుగులో నడుస్తున్న ఈ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి మచ్చగా మిగిలిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.



# దేవాలయంపై దాడి చేసింది ఎవరు?

**కొత్తగూడెం ధన్బాద్ లో ఉద్రిక్తత..**

**పవిత్రమైన విగ్రహానికి ధ్వంసం చేసిన దుండగులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

ధన్బాద్, గ్రామ దేవత పోచమ్మ తల్లి గుడి ని,ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీ పొలిమేరలో ఉన్న స్వయంభుగా కొంగుబంగారమై వెలిసిన పోచమ్మ తల్లిని , ఇలవేల్పుగా కొలుచుకుంటున్నారు ధన్బాద్ గ్రామ ప్రజలు. అయితే ఎంతో పవిత్రమైన, చాలా శక్తివంతమైన గ్రామ దేవత ఆలయాన్ని కొందరు గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో హుండీని పగలగొట్టి, కానుకలను దొంగిలించారు. తదనంతరం అమ్మవారి విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు. తమ ఊరి పొలిమేర దేవత పోచమ్మ తల్లి దేవాలయాన్ని, ఇంతలా ధ్వంసం చేసి హిందూ తత్వాన్ని, చిన్న చూపు చూసిన వాళ్లని అస్సలు వదలకూడదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టూ టౌన్ పోలీస్ వారికి సమాచారం ఇచ్చారు.. ఇలా హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ హిందు తత్వాన్ని కించపరుస్తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కార్మిక సమస్యలను గాలికొదిలేసిన ఐటీసీ యాజమాన్యం

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఎండను సైతం లెక్కచేయడకుండా 27 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపడుతున్నా కార్మిక సమస్యలు గాలికొదిలేసి ఐటీసీ యాజమాన్యం నిర్లక్ష్యధోరణితో ఉందని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ యాకూబ్ పాషా, బల్లెం నాగయ్యలు మండిపడ్డారు. మంగళవారం 27వ రోజుకు కార్మికుల దీక్షలు చేరాయని...రోజులు గడుస్తున్నా యాజమాన్యం మాత్రం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షల్లో కూర్చున్న పాటి సోమిరెడ్డి, పోతిని గోపాలరావు, బత్తుల శ్రీనివాసరావు, శనగ వీరకుమార్ లకు బీఆర్డీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, చుక్కపల్లి బాలాజీలు పూలమాల వేసి సంఘీభావం ప్రకటించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించని యాజమాన్యంపై జేఏసీ వత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉందని... రేపో, మాపో సమ్మెకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యం తన వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో కార్మికుల పోరాటం మరింత ఉధృతం చేస్తామని, జేఏసీతో చర్చలకు ఐటీసీ యాజమాన్యం త్వరితగతిన వచ్చి కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సూరిశెట్టి జగదీష్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# జనగణన శిక్షణ కార్యక్రమం విజయవంతం

**భద్రాచలం ఏప్రిల్ 21 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జి డి సి)లో నిర్వహించిన 2027 జనగణన శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు విజయవంతంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. శిక్షణార్థులు చురుకుగా పాల్గొని క్రమశిక్షణ నేర్చుకునే తపన ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ప్రతి అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా, ప్రాయోగిక ఉదాహరణలతో బోధించిన తీరు శిక్షణను మరింత ప్రభావవంతంగా మార్చింది.ఈ సందర్భంగా శిక్షణ మాస్టర్లు ఆనంద్, శ్రీనివాస్, నరేష్ (ఏ ఎస్ ఓ) అందించిన సమగ్ర మార్గదర్శకత్వం, స్పష్టమైన వివరణలు, నిరంతర ప్రోత్సాహం శిక్షణార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషించాయి. టెక్నికల్ అసిస్టెంట్ నిఖిల్ అందించిన సాంకేతిక సహకారం కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు ఎంతో తోడ్పడింది. శిక్షణలో భాగంగా నిర్వహించిన స్కిట్ రూపకల్పన అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో ఎన్యూమరేటర్లు గృహాలకు వెళ్లి ఎలా సమగ్రంగా, ఖచ్చితంగా వివరాలు సేకరించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించడం ద్వారా శిక్షణార్థులకు స్పష్టమైన అవగాహన కలిగింది. ఈ శిక్షణ ద్వారా శిక్షణార్థులు మ్యాప్ డ్రాయింగ్‌తో పాటు, డేటా సేకరణ, ప్రతిబింబనలో అవసరమైన నైపుణ్యాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎమ్మార్వో ధనియాల వెంకటేశ్వర్లు శిక్షణ మాస్టర్లను ఘనంగా సన్మానించారు. మూడు రోజుల జనగణన శిక్షణ కార్యక్రమం భవిష్యత్తులో జరగనున్న జనగణన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బలమైన పునాదిగా నిలువనుందని పేర్కొన్నారు.

# మాడుగులపల్లిలో పారిశుధ్యం పడకేసింది

## హైవే పక్కనే మురుగు నరకం

## పట్టించుకోని అధికారులు దుర్వాసనతో స్థానికుల అవస్థలు

వృద్ధులు అంటువ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకముందే అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై లేకపోవడం విచారకరమని మేధావులు విమర్శిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మాడుగులపల్లి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడకుంటే ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు.

# రంగస్థల నటులకు, సేవా కార్యక్రమాలు అందించిన వారికి మెమొంట్లతో సత్కారం

**పెనుబల్లి ఏప్రిల్ 21( జనంసాక్షి)**

పెనుబల్లి మండలం చెందిన రంగస్థల కళాకారులకు, సేవా కార్యక్రమాలు అందించిన వారికిహేమా స్వచ్ఛంద సంస్థ వారిచే ఖమ్మంలోమెమొంట్లు అందించి సత్కారం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలానికి చెందిన గోదా శ్రీనివాసరావు దంపతులకు భ్రమరాంబిక సేవాసమితి తరపున పలు దేవాలయంలో సేవలందించినందుకు గాను జిల్లా స్థాయిలో తెలుగు కీర్తి అవార్డు అందించడం జరిగింది , రంగస్థల కళాకారులు దాసరి చెన్నారావు, బల్లి అబ్రహం, పుట్టా వెంకటేశ్వరరావు, భోగి మోహన్ రావు దంపతులు, పరిగడుపు రాములు, కాటిని రామారావు, మహబూబ్ తదితరులను ఘనంగా సన్మానం చేసి వారికి మెమొంట్ల తో సత్కారం చేయడం జరిగింది,



# రుక్కి తండా పంచాయతీ భవన నిర్మాణంలో అక్రమాలు

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఫిర్యాదు

- గ్రామ సమస్యలపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన బృందం
- మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్, గ్రామ సర్పంచ్ రమాదేవి
- సుడిగుండంలో కురుక్కుపోయిన గ్రామ సమస్యలు
- కొలిక్కిరాని రుక్కితండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం పై వినతి పత్రం
- బాధ్యులపై చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కోరం హామీ
- పంచాయతీ భవనం నిర్మాణంలో నిధులు జప్యం చేసిన పంచాయతీరాజ్ ఏఈ కాంట్రాక్టర్ పై ఫిర్యాదు
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం : గ్రామ సర్పంచ్ రమాదేవి
- పంచాయతీ భవన నిర్మాణం పనులు చేపట్టకపోతే దశలవారీగా ఉద్యమిస్తాం :గ్రామ ప్రజలు పాలకమండలి సభ్యులు , గ్రామ ఉప సర్పంచ్ సాంబయ్య

**కామేపల్లి,ఏప్రిల్ 21 (జనంసాక్షి):-**
కామేపల్లి మండల పరిధిలోని రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణ దశలోనే ఆగిపోయిందని, దీనిపై ఎండిఓ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టినప్పటికీ, అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించి నప్పటికీ, ఎలాంటి స్పందన లేదని,అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై వ్యవహారాన్ని పక్కన పెడుతున్నారని మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని,దీనిపై సోమవారం గ్రీవెన్స్ లోకూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, సమస్య పరిష్కారం కాకున్నట్లయితే పంచాయతీరాజ్ మంత్రికి ఆ శాఖ కమిషనర్ ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని, అధికారులపై చర్యలు తీసుకొని, గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని, లేకున్నట్లయితే కాంట్రాక్టర్ తీసుకున్న 3 లక్షల 75000 రూపాయలను తిరిగి చెల్లించాలని రుక్కి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి,కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన తర్వాత వారు మాట్లాడుతూ నాటి పంచాయతీ సెక్రటరీ రాజేష్,పి ఆర్ ఏ ఈ వాసు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై భూదాన యజమానితో ఎలాంటి అగ్రిమెంటు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చక చక బేస్ మెంట్ లెవెల్ కట్టించి డబ్బులు ట్రెజరీ నుండి డ్రా చేయించడం జరిగిందని, భవనం పూర్తి చేయకుండా దానిని నిర్లక్ష్యంగా వదిలేసారని,ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఈ విషయంలో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉన్నదేమోనని అనుమానంగా ఉందని ఎమ్మెల్యేకు విన్నవించగా వారు స్పందించి గ్రామపంచాయతీ భవనం నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటానని, త్వరలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. చర్యలు తీసుకోకుండా ఉన్నట్లయితే తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గుగులోతు మంగ్య, గుగులోతు కిషన్, ఉబ్బని నాగార్జున కురుసం రామ్మూర్తి, కురసం రవి చిన్నబోయిన వీరబాబు,లాకావత్ నరేష్ మేకల మల్లికార్జునరావు ముత్తబోయిన సత్యనారాయణ కానబోయిన బిక్షం, చల్ల రవి తదితరులు పాల్గొన్నారు.







## ఆపదలో ఉన్న వారికి చేయూత - ముఖ్యమంత్రి సహాయనిధి

### చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం , ఏప్రిల్ 21 (జనంసాక్షి)**
ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ చేతుల మీదుగా జాడ మంగ లక్ష్మికి రూ.26,500/-, మేదరమెట్ల జ్యోతికి రూ.20,000/-, నిమ్మల సాయిలక్ష్మికి రూ.25,500/- విలువైన చెక్కులు వారి నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం రూ.72,000/- మంజూరు చేయించామని తెలిపారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో ఆర్థిక చేయూత అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఖమ్మం నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, సేవ చేయడం ద్వారా ఎంతో సంతృప్తి పొందుతున్నామని కార్పొరేటర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నగర కార్యదర్శి దేవర వెంకన్నతో పాటు నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వర రావు, కన్నం రమేష్, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్, కాటం యాదయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, సింగం అంజయ్య, మన్నె హరికృష్ణ, హనుమాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ లోక్ అదాలత్‌లో ప్రతిభకు ప్రశంసలు

### కొత్తగూడెం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఎస్సై కిషోర్ రెడ్డి కి ప్రశంసా పత్రం అందజేత..

**దమ్మపేట ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్వహించిన నేషనల్ లుక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా,ఎక్కువ కేసులను విజయవంతంగా పరిష్కరించడం తో పాటు,ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్,పెట్టి కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి సంబంధిత అధికారిన జిల్లా ఎస్పీ.రోహిత్ రాజ్ ఐపీఎస్ ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేసులను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గుతుందని,అలాగే ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. సమస్యలను సౌహార్దంగా పరిష్కరించడంలో తమ కృషి కొనసాగించాలని సూచిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో సేవలు అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, న్యాయవాదులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్




**టేకులపల్లి ఏప్రిల్ 21(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ లేబర్ బ్లాక్ డే గా నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో నల్లజెండాలతో ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ బ్లాక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలని అన్నారు. లేబరు కోడులను విరమించుకునే వరకు కార్మిక వర్గం పోరాడుతూ ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ మంచా, మేకల వినోదు, గుగులోతు రామారావు, దేగటి క్రాంతి కుమార్, కానుగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడే విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఫోరం ద్వారా సద్వినియోగం చేసుకోండి

**కామేపల్లి,ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
నేడు కామేపల్లి మండల పరిధిలోని విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్త లింగాల సబ్ స్టేషన్ లో బుధవారం జరుగనున్న సీ జీ ఆర్ ఎఫ్ పబ్లిక్ హియరింగ్‌కు కామేపల్లి, రఘునాథపాలెం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు ప్రజలు వచ్చి మీ సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలని ఏ డి ఈ ఎం సంజీవ్ కుమార్,ఏ ఈ శ్రీనివాసులు మంగళవారం కోరారు. ఈ కార్యక్రమానికి ఉన్నత స్థాయి అధికారులు హాజరవుతారని, తక్షణం ప్రజలకు విద్యుత్ వినియోగదారుల తమ సమస్యలు తద్వారా పరిష్కారం అవుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారి సమస్యలను ఫోరం ద్వారా అక్కడే పరిష్కరించుకోవాలని వారు పేర్కొన్నారు.



## ఘనంగా శంకర చార్యుల జయంతి వేడుకలు

**మణుగూరు, ఏప్రిల్ 21 (జనంసాక్షి):**
ఆదిశంకరులు అద్వైత సిద్ధాంతాన్ని ప్రబోధించి, భారతదేశంలోని నాలుగు దిక్కులా పీఠాలను స్థాపించి, సనాతన ధర్మాన్ని నిలబెట్టిన మహనీయు డని గాయత్రి జ్ఞాన పీఠం వ్యవస్థాపకులు ధర్మకర్త దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు అన్నారు. మంగళవారం శ్రీశ్రీశ్రీ అనంత సద్గురు ఆత్మబోధమృత గాయత్రి జ్ఞానపీఠం గుట్ట మల్లారం జయశంకర్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతిని ఘనంగా నిర్వహించారు. లఅనంతరం తీర్థ ప్రసాదాలు తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల ముత్యాలరావు ఉరవకొండ లక్ష్మీనారాయణ, మల్లిడి లాలయ్య ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, బి జె పి నాయకులు లింగం పల్లి రమేష్ గురువులు శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ యాప్పై ప్రజల వ్యతిరేక స్వరం

## గిరిజన ప్రాంతాల్లో ఉపాధి కూలీల నిరసనలు



**కామేపల్లి,ఏప్రిల్ 21 (జనంసాక్షి):** కామేపల్లిమండలంలోని సాతాని గూడెం గ్రామంల్లో మంగళవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల వద్ద కూలీలు ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సాతానిగూడెం గ్రామం లో జరిగిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ లీగల్ సెల్ గ్రామ అధ్యక్షుడు మామిడాల రాజు బి ఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు మావిడాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ఫేస్ యాప్ అమలు వల్ల హాజరు నమోదు సమస్యలు తలెత్తి, పనికి వచ్చిన కూలీలకు హాజరు పడకపోవడంతో కూలి పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యల కారణంగా పరిస్థితి మరింత విషమంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేస్ యాప్ను వెంటనే రద్దు చేసి పాత విధానంలోనే హాజరు నమోదు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజువారీ కూలిని పెంచాలని, పని స్థలాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అశ్వరావుపేట ఎస్సై కిప్రశంసలు

**అశ్వరావుపేట ఏప్రిల్ 21,(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్లో కార్యక్రమంలో భాగంగా, ఎక్కువ కేసులను విజయవంతంగా పరిష్కరించడం తో పాటు, ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టీ కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అశ్వరావుపేట ఎస్సై యాయాతి రాజు కి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేసులను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గుతుందని, అలాగే ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. సమస్యలను సౌహార్దంగా పరిష్కరించడంలో తమ కృషి కొనసాగించాలని సూచిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో సేవలు అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.



# వడగండ్ల వానకి తడిసిన వరి ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, ఏప్రిల్ 21 (జనం సాక్షి)** నాంపల్లి మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డులో మంగళవారం అకాల వర్షం కారణంగా రైతులు ఎండ పెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయి, రైతులకు నష్టం వాటిల్లింది అని విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో వడ్లని పరిశీలించి సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఆందోళన వ్యక్తం చేసి ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా తేమా శాతం చూడకుండా కొనుగోలు చేయాలని అధికారులు అందుబాటులో ఉండి పట్టాలు రైతులకు అన్ని వసతులు కల్పించాలని మిల్లర్లతో మాట్లాడి తేమశాతం లేకుండా ఎత్తిన ధాన్యాన్ని లారీలోకి ఎత్తాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు మధ్య దళారీలకు అవకాశం ఇవ్వకుండా నేరుగా రైతులని సంప్రదించి కొనుగోలు చేయాలని ఏలాంటి షరతులు లేకుండా ఒడ్లు అన్ని కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు కాటం వీరస్వామి, నల్లపు జంగయ్య, వట్టికోటి నరేష్, గొల్లపోయిన యాదగిరి, యాదమ్మ సైదులు వెంకటయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

# రెండు పూటల ఫోటోల విధానం రద్దు చేయాలి

## కామేపల్లిలో సిఐటియు నిరసన



**కామేపల్లి ఏప్రిల్ 21 (జనంసాక్షి):** కామేపల్లి మండలవ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి ఎంపీడీవో కి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని వి బి జి రామ్ జి బిల్లును తక్షణమే రద్దు చేయాలని పాత పద్ధతుల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రెండు పూటల ఫోటోలు రద్దు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించాలని కనీస వేతనం రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని కొలతలతో సంబంధం లేకుండా మెట్ల పద్ధతులను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య మండల కమిటీ సభ్యులు ఎస్కే హుస్సేన్ ఏపూరి అచ్చయ్య లింగమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను ఖండించాలి: సర్దు తిరుమలేష్

**రాజాపేట ఏప్రిల్ 21( జనంసాక్షి):** చల్లూరు రెవెన్యూ పరిధిలో గల క్రషర్ మిషన్ అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఇటీవల జరుగుతున్న పరిణామాల ను దృష్టిలో ఉంచుకొని టిఆర్ఎస్ పార్టీ గ్రీవెన్స్ లో వినతి పత్రం సమర్పించగా కాంగ్రెస్ పార్టీ సవాల్ ను స్వీకరించి మంగళవారం క్రషర్ వద్దకు టిఆర్ఎస్ శ్రేణులు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ప్రశ్నించారు. రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం ఆయన టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ మైనింగ్ విషయంలో పూర్తి ఆధారాలతో వెళ్లాలనుకున్న తమను పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల నాయకులు దగ్గుల విష్ణు, పులి చంద్రమౌళి, చింతల రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



**నూతనకల్ ఏప్రిల్21(జనంసాక్షి)** మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముశం ఉప్పలయ్య ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి జారిపడగా కాలు చేయి విరిగినవి మంగళవారం ఆయనకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఆపదలో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందించడంతో ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మట్టపల్లి గంగయ్య యాదవ్, తండు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పన్నాల ఆశి రెడ్డి, వార్డ్ మెంబర్ జటంగి సొనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవరెడ్డి , శ్రీనివాసరెడ్డి, నెల్లుట్ల రవి, జటంగి వెంకన్న, వీరబోయిన గురువయ్య, జటంగి వెంకన్న, జటంగి సొనయ్య, మట్టపల్లి వెంకన్న, వీరబోయిన కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్లకు శిక్షణ పూర్తి

## తహసిల్దార్ శ్రీనివాసరావు



**నూతనకల్ ఏప్రిల్ 21(జనసాక్షి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జనగణన2027 పై ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల కు మూడు రోజుల శిక్షణ మంగళవారం తో పూర్తి కావడం జరిగింది ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ ప్రకారం ఏ ఒక్క ఇల్లు వదిలిపెట్టకుండా ప్రభుత్వం జారీ చేసిన నియమముల ప్రకారం నిర్దీత సమయంలో గణన పూర్తి చేయాలని ఎనిమినేటర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ కొరివి మధు, వెంకన్న, ఏఎస్ఓ సందీప్, ఎనిమినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలోగడపగడప పరిచయ కార్యక్రమం



**నేరేడుచర్ల ఏప్రిల్ 21( జనంసాక్షి):** మండలంలోని పత్తేపురం గ్రామంలో మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు ఒట్టేపు ఉపేందర్ మహారాజ్ అధ్యక్షత,సూర్యాపేట జిల్లా నాయకులు, అవిరెండ్ల నాగేంద్రబాబు మహారాజ్, గడపగడప సంఘ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా ఆదిగల వ్యక్తిత్వ నిర్మాణం, సమాజ జీవన విధానం, స్వశక్తి ఆధారిత ఉద్యమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు. ఒట్టేపు ఉపేందర్ మహారాజ్,ఉపాధ్యక్షులు సిద్దంగా ప్రవీణ్ మహారాజ్,ప్రధాన కార్యదర్శి ధార వెంకటేష్ మహారాజ్- కార్యదర్శి మచ్చ కిరణ్ మహారాజ్- అధికార ప్రతినిధి మచ్చ చిన్న శ్రీను మహారాజ్, సలహాదారుడు మచ్చ పాపులు మహారాజ్, కోశాధికారి మచ్చ అబ్రహం మహారాజ్,కమిటీ సభ్యులు,ఆరె శ్రీకాంత్ మహారాజ్,ఆరె నాగరాజ్ మహారాజ్, కొత్తపల్లి శ్రీకాంత్ మహారాజ్, మచ్చ పవన్ కళ్యాణ్ మహారాజ్, సిద్దపంగ రవి మహారాజ్, ఆరె పెద్ద సైదులు మహారాజ్, మచ్చ తరుణ్ మహారాజ్, చిత్రం వెంకటేష్ మహారాజ్, ములకలపల్లి సతీష్ మహారాజ్, అమరపు ప్రశాంత్ మహారాజ్, మచ్చ నాగేష్ మహారాజ్. లను ఎన్నుకున్నారు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం: కలెక్టర్ చంద్రశేఖర్





**జనంసాక్షి, మిర్యాలగూడ :**
వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో 7 ప్రధాన కూడలలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాలను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణలతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు, ప్రయాణికులు,సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని వారి దాహార్తిని తీర్చడం కోసం ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మధ్యాహ్నం పెరుగన్నం పంపిణీ చేయడం అభినందించాల్సిన విషయమని అన్నారు పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పెరుగన్నం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురికి పెరుగన్నం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి
- రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం.సేకరణ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**కోదాడ,( జనంసాక్షి):**
జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే లా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతో పాటు తేమ కొలిచే యంత్రలు, టార్పలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. లోడింగ్ చేసిన ధాన్యాన్ని మిల్లులలో వేగంగా అన్ లోడింగ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలను వచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కొనుగోలుకు అనుగుణంగా లారీలను ఏర్పాటు చేయాలని, అవసరం అయితే లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం సమయం లోనే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని, అదే విదంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య నారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**రాజాపేట ఏప్రిల్ 21( జనంసాక్షి):**
రాజాపేట మండలంలోని చల్లూరు, బొందుగుల, పారుపల్లి గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతులతో, నిర్వాహకులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతాన్ని ఆయనే స్వయంగా పరిశీలించారు. నిబంధనలకు లోబడి ధాన్యం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్ ఐ నర్సింలు, పిఎసిఎస్ సెక్రటరీ సిల్వేరు శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## వేడుకలు వద్దు వీలైతే సేవా కార్యక్రమాలు చేయండి

**ఆర్డీఆర్ లేని మొదటి పుట్టినరోజు బాధగా ఉంది**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట (జనంసాక్షి):**
గత 30 సంవత్సరాలుగా తన ప్రతి పుట్టిన రోజును మాజీ మంత్రి, దివంగత సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి జరుపుకున్నానని, ప్రస్తుతం ఆయన లేని బాధ మనసు నిండా ఉందని, అందుకే నేడు నిర్వహించే తన జన్మదిన వేడుకలను ఆడంబరాలు లేకుండా నిరాడంబరంగా జరపాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తన అభిమానులు నిరాశ చెందవద్దని, గత 30 సంవత్సరాలుగా ప్రతి పుట్టినరోజు వేడుకలను అభిమాన నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి నిర్వహించుకున్నానని అన్నారు. దామన్న పుట్టినరోజు అయినా తన పుట్టినరోజు అయిన ఒకేలా నిర్వహించు కున్నామని, అలాంటిది ఆయన లేకుండా జన్మదిన వేడుకలు నిర్వహించు కోవడం బాధగా ఉందన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తన జీవితమంతా ప్రజాసేవకు పాటుపడ్డారని, ఆయన బాటలో నడుస్తూ తన పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించా లని అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఏలాంటి కేకులు కట్ చేయకుండా, బాణాసంచాలు పేల్చకుండా వీలైతే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## అదుపు తప్పి రోడ్డు పక్కకి దూసుకెళ్లిన వాహనం

**అడ్డగూడూర్/ఏప్రిల్ 21(జనంసాక్షి)**
అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామ సమీపంలో ఈరోజు సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో తిరుమలగిరి నుండి వలిగొండ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ంఖ28ఱఆ5818 నెంబర్ గల వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కలో దూసుకెళ్ళింది. డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయినవి. అడ్డగూడూర్ పోలీసులు వెంటనే స్పందించి వెంటనే డ్రైవర్ ని 108 అంబులెన్స్ లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.





# స్వయం ఉపాధిపై మహిళలు ఆసక్తి పెంచుకోవాలి

**గార్మెంట్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి**

**భువనగిరి, ఏప్రిల్ 21 (జనం సాక్షి)** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించుకుని, నైపుణ్య శిక్షణల ద్వారా ఆర్థికంగా ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టీ. నాగిరెడ్డి సూచించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ఉదిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో సేర్ఫ్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) సహకారంతో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్మెంట్ కటింగ్, స్కిల్స్ ఫర్ స్కూల్ యూనిఫార్మ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆయన ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, భువనగిరి, వలిగొండ, బీబీనగర్, యాదగిరిగుట్ట, రామన్నపేట, మోత్కూరు, తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట మండలాలకు చెందిన సుమారు 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి శిక్షణలతో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడ గలరన్నారు. జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కె. జంగారెడ్డి మాట్లాడుతూ, శిక్షణ పొందిన మహిళలకు వచ్చే నెలలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంల తయారీ పనుల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. శిక్షణను క్రమశిక్షణతో సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ, భువన గిరి ఏపీఎం మల్లేష్, ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్ధన్, మోత్కూర్ ట్రైనింగ్ సెంటర్ అధికారి లక్ష్మీనారాయణ, శిక్షకులు పబ్బుల విజయ, గీతతో పాటు మహిళలు పాల్గొన్నారు.





# నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యం

## విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి




**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 21,జనంసాక్షి:** వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో విత్తనాల సమగ్ర ప్రణాళికకు శ్రీకారం చుట్టినట్లు తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వెల్లడించింది. రైతులకు సమయానికి, నాణ్యతతో కూడిన విత్తనాలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కార్యాచరణ రూపొందించింది. జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగనుండగా, ఇందుకు దాదాపు 1.25 లక్షల క్వింటాళ్ల విత్తన అవసరం ఉందని అంచనా. ఇందులో భాగంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు 50 వేల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరి విత్తనాలతో పాటు పెసర, మినుము, కంది వంటి పంటల విత్తనాల సరఫరాకూ చర్యలు చేపట్టింది. నల్గొండ జిల్లాలో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఆఫీసు మీటింగ్ హాల్ లో జరిగిన సమీక్షా సమావేశంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి పాల్గొని కీలక సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఉత్పత్తి నుండి ధృవీకరణ వరకు ప్రతి దశలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక ప్రయోగశాలల్లో పరీక్షలు పూర్తి చేసిన విత్తనాలనే మార్కెట్లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. వరి సాగుకు అవసరమైన సన్న మరియు దొడ్డు రకాల విత్తనాలను సరిపడా నిల్వలో ఉంచినట్లు ఆయన వెల్లడించారు.

ముఖ్యంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న వివిధ రకాల విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేట్ విత్తనాలపై అధికంగా ఆధారపడకుండా రైతులను రక్షించడం అందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే సహకార సంఘాలు అన్ని రకాల విత్తనాల పంపిణీలో చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు. ప్రస్తుతం రాయితీ విత్తనాల పైనే దృష్టి పెట్టడం సరికాదని, రాయితీ లేని విత్తనాలను కూడా రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

వానాకాలానికి అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలను కూడా సమయానికి సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాబోయే కొత్త విత్తన చట్టం ద్వారా కల్తీ విత్తనాలపై నియంత్రణ పెరిగి, నిజాయితీ గల డీలర్లు మరియు రైతులకు రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ సిబ్బంది, డీలర్లు మరియు సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్. డి సి ఓ పత్యా నాయక్ విత్తన అభివృద్ధి సంస్థ మేనేజర్ రాజీవ్. జెడిఎ సంధ్య. రీజినల్ మేనేజర్ కృష్ణవేణి జిల్లా రైతు కిసాన్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డు

## కలెక్టర్ బి.చంద్ర శేఖర్

**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 21,జనంసాక్షి:** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్,జి. వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, దాస్, కే. దైవాదీనం,వై. చంద్రశేఖర్ రెడ్డి, కె. బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ సమర్పించారు. నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ఉన్నారు.



# రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ పిడి నాగయ్య, తహసిల్దార్ కవిత, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి

## సిఐటియు నాయకులు రణపంగ కృష్ణ



**పెన్ పహాడ్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మండలంలో గ్రామపంచాయతీ వర్కర్లపై జరుపుతున్న రాజకీయ వేధింపులను ఆపాలనీ సిఐటియు నాయకులు రణపంగ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులు, గ్రామీణ హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఆయా గ్రామాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై కొన్ని ప్రాంతాల్లో రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులతో దురుసుగా ప్రవర్తించడం, రాజకీయంగా ఇబ్బందులు పెట్టడం ఆపాలని హెచ్చరించారు. లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. తక్కువ వేతనాలతో పాటు నెలల తరబడి జీతాలు రాకపోయినా పనిచేస్తున్న కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రణపంగ వెంకన్న, రణపంగ శ్రీనివాసు, బొల్లం నాగరాజు, మామిడి నారాయణ, రణపంగ సైదులు, గ్రామీణ హమాలి కార్మికులు రణపంగ బుచ్చిరాములు, చింత ముత్తయ్య, శ్రీకాంత్, సైదులు, కోటయ్య, రమేష్, అనిల్, సోనీ తదితరులు పాల్గొన్నారు...

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి సహకారంతో నేడు జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.సోమయ్య, ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ కార్డు కలిగిన పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు

**అడ్డగూడూర్/ఏప్రిల్ 21(జనంసాక్షి)**

అడ్డగూడూరు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి తల్లి శ్రీమతి పూలమ్మ వడదెబ్బ కారణంగా మరణించడం తీవ్ర విషాదకరం. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ చిప్పలపల్లి మహేందర్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మెన్ మాజీ పొన్నాల వెంకటేశ్వర్లు, మానాయకుంట సర్పంచ్ దేశబోయిన నాగయ్య, ఉపసర్పంచ్ వరిగడ్డి లోకేష్, నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, వడకాల రణధీర్ రెడ్డి, కడారి సైదులు, మందుల కిరణ్, గజ్జెల్లి రవి, చిప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్



**చిలుకూరు, ఏప్రిల్ 21(జనంసాక్షి):** చిలుకూరు మండలంలోని సీతారామపురం గ్రామ గుట్టల్లో ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం చిలుకూరు వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాలను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ ధ్రువ కుమార్, గుత్తిదారులు, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.